ఎమ్మెల్యే 'బండ్ల'కు నాయకుల శుభాకాంక్షలు

గద్వాల అర్బన్, డిసెంబర్ 7 : గద్వాల అసెంబ్లీ నియోజకవర్గానికి రెండో సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గురువారం పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, సుభాన్, విజయ్‌కుమార్, తిమ్మారెడ్డి, చెన్నయ్య, కుర్మన్న తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే విజయుడు పరామర్శ

నివాళు లర్పిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

ఉండవెల్లి, డిసెంబర్ 7 : మండలంలోని కంచుపాడు గ్రామానికి చెందిన నాగన్న కుమారుడు సూర్యప్రకాశ్ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గ్రామానికి వెళ్లి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

అలంపూర్, డిసెంబర్ 7: ఎస్‌జీఎఫ్ అండర్ 17 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు అలంపూర్ మాంటిస్సోరి పాఠశాల పదో తరగతి విద్యార్థి జశ్విన్ రెడ్డి ఎంపికైనట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు శివనాయుడు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రవి ప్రకాశ్, హెచ్ఎం నాగలక్ష్మీ, ఉపాధ్యాయులు జశ్విన్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడిని అభినందించారు.

బొలేరో కిందపడి చిన్నారి మృతి

మల్దకల్, డిసెంబర్ 7: బొలేరో టైర్ల కింద పడి ఓ చిన్నారి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండల కేంద్రం మల్దకల్‌లో గురువారం చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం..గ్రామానికి చెందిన బోయ తిమ్మప్ప కుమారుడి వివాహానికి వచ్చిన వధువులు వచ్చిన బొలేరో వాహనాన్ని దశమి కట్ట సమీపంలో నిలిపారు. వాహనం కిందకు దయ్యం నర్సింహులు కుమారుడు వినయ్(1) వెళ్లాడు. అక్కడ సందెరాళ్లు ఎత్తే కార్యక్రమం నిర్వహిస్తుండడంతో చిన్నారి వాహనం కిందకు వెళ్లింది ఎవరూ గమనించ లేదు. డ్రైవర్ వాహనాన్ని స్టార్ట్ చేసి ముందుకు వెళ్లే క్రమంలో చిన్నారి టైరు కిందకు రావడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. చిన్నారి తండ్రి నర్సింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కల్యాణ్‌కుమార్ తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడు..

గట్టు, డిసెంబర్ 7 : విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని మల్లంపల్లి శివారులో గురువారం చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మల్లంపల్లికి చెందిన బోయ చిన్నతాయన్న పొలంలోని బోర్‌మోటర్ కాలిపోయింది. దీంతో ఆయన ఇద్దరు కుమారులతో కలిసి బోరుమోటర్‌ను బయటకు తీస్తుండగా తిరుమలేశ్ (24) ప్రమాదవశాత్తు తెగిపడ్డ సర్వీస్‌వైర్‌కు తగలడంతో విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందాడు. తండ్రి చిన్నతాయన్న తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనం చోరీ

ఉండవెల్లి, డిసెంబర్ 7 : అలంపూర్ చౌరస్తాలోని పెట్రోల్ బంకు వద్ద పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనం చోరీకి గురైంది. ఎస్సై బాలరాజు కథనం ప్రకారం ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన మద్దిలేటి ఇటిక్యాల గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతి రోజూ ఆయన స్వగ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చి అలంపూర్ చౌరస్తాలోని పెట్రోల్ బంక్‌వద్ద పార్క్ చేసి వెళ్తాడు. రోజూ వారిగా గురువారం బైక్ పార్క్ చేసి సాయంత్రం వచ్చి చూసేసరికి కనిపించలేదు. మద్దిలేటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

వైభవంగా తిమ్మప్పస్వామి మెట్లపూజ

- అశేష సంఖ్యలో హాజరైన భక్తులు
- భక్తి కీర్తనలు, గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

అయిజ, డిసెంబర్ 7 : పట్టణ సమీపంలోని స్వయంభూ కట్టకింద తిమ్మప్ప స్వామి ఆలయ ప్రాంగణం గురువారం గోవింద నామస్మరణతో మార్మోగింది. గోవింద మాల ధరించిన భక్తులు వేద పండితుల మంత్రోచ్ఛా రణ మధ్య శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజ, మెట్లపూజ వైభవంగా నిర్వ హించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు ఆలపించిన భక్తి కీర్తనలు, గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అనంతరం భక్తులకు చిన్న తాండ్రపాడుకు చెందిన మేఘనాథ్‌గౌడ్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప, శివ, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

స్వామివారికి పూజలు చేస్తున్న అర్చకులు

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు

- కమాండెంట్ ఎన్.వీ.సాంబయ్య

ఎర్రవల్లి చౌరస్తా, డిసెంబర్ 7: సీపీఆర్ పద్ధతి ద్వారా బాధితుడి ప్రాణాలు కాపాడొచ్చని పదోపటాలం కమాండెంట్ ఎన్.వీ.సాంబయ్య తెలిపారు. గురువారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదోపటాలంలో కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో సిబ్బందికి సీపీఆర్ పద్ధతిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పదోపటాలం యూనిట్ దవాఖాన డాక్టర్ రవిశంకర్ అత్యవసర పరిస్థితుల్లో ఒక వ్యక్తి శ్వాస లేదా హృదయ స్పందన ఆగినప్పుడు వారిని సీపీఆర్ పద్ధతి ద్వారా ఏవిధంగా రక్షించాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు నాగభూషణం, అనిల్ శర్మ, ఆర్ ఐలు వెంకటేశ్వర్లు, రాజారావు, శ్రీధర్, గోపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్ గురించి అవగాహన కల్పిస్తున్న కమాండెంట్ సాంబయ్య

పాత వస్తువుల వేలం

గద్వాల అర్బన్, డిసెంబర్ 7: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఉన్న పాత ఇనుప (మంచాలు, టేబుల్స్, కుర్చీలు) తదితర వస్తువులను ఈ నెల 13వ తేదీన వేలం వేయనున్నట్లు దవాఖాన సూపరింటెండెంట్ కిషోర్ కుమార్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల వారు 13వ తేదిన ఉదయం 11 గంటలకు దవాఖానలో రూ.1,000 డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొన్నాలని పేర్కొన్నారు.

సైనిక్ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గద్వాలటౌన్, డిసెంబర్ 7: 2024-25 విద్యా సంవత్సరానికి గానూ సైనిక్ పాఠశాలలో 6, 9వ తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో సిరాజుద్దీన్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 21 పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు సైనిక్ పాఠశాల వెబ్‌సైట్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

హోరాహోరీగా ఎస్‌జీఎఫ్ క్రికెట్ పోటీలు

- సెమీ ఫైనల్‌కు చేరిన ఆదిలాబాద్, మెదక్, రంగారెడ్డి, ఖమ్మం జట్లు

పోటీలో తలపడుతున్న రంగారెడ్డి, ఖమ్మం జట్లు

గద్వాలటౌన్, డిసెంబర్ 7: జిల్లా కేంద్రంలోని ఇండోర్, సోమనాద్రి స్టేడియాల్లో మూడు రోజులుగా ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. గురువారం ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జట్లు పోటీ పడ్డాయి. పూల్ ఏ విభాగంలో అదిలాబాద్, మెదక్ జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. పూల్ బీలో రంగారెడ్డి, ఖమ్మం జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. కాగా ఇప్పటి వరకు అదిలాబాద్ నాలుగు మ్యాచ్‌లు, మెదక్ మూడు మ్యాచ్‌లు గెలుపొందగా, రంగారెడ్డి మూడు , ఖమ్మం మూడు మ్యాచ్‌లు గెలుపొందాయి. శుక్రవారం సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. పోటీలను ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జితేందర్, పోటీల పరిశీలకుడు సుధాకర్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, నగేశ్‌బాబు, కృష్ణయ్య, బీసన్న, రజనీకాంత్, జగదీశ్ తిరుపతి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

ఎర్రవల్లి చౌరస్తా, డిసెంబర్ 7: ఇటిక్యాల మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు,పోలీసుల కథనం ప్రకారం కర్ణాటక రాష్ట్రం చిక్‌బళ్లాపూర్‌కు చెందిన నరేశ్ (26), బైరెడ్డి(25) కారులో బెంగళురు నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా మార్గం మధ్యలో ఇటిక్యాల మండలం మునగాల శివారు దగ్గర గురువారం తెల్లవారు జామున కారు డ్రైవర్ నిద్రమత్తులో డివైడర్‌ను ఢీకొట్టాడు. ప్రమాదంలో కారు నుజ్జు నుజ్జుకాగా కారులో ప్రయాణిస్తున్న నరేశ్, బైరెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం కర్నూల్ దవాఖానకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794